# కరోనా వైరస్

## పూర్వాపరాలు - విశ్లేషణ - మార్గదర్శకాలు


మూలం

డా॥ స్వప్నైల్ పారిఖ్

డా॥ మహేరా దేశాయ్

డా॥ రాజేష్ పారిఖ్

తెలుగు సేత

డా॥ నరిసెట్టి ఇన్నయ్య, పిహెచ్.డి.

డా॥ నవీన నరిసెట్టి హేమంత్

# సూచిక


| | |
|---|---|
| పరిచయం | 4 |
| విజ్ఞాన పరిచయం | 6 |
| 1. నూరేళ్ళ ఉపద్రవం | 7 |
| 2. వూహాన్‌లో జరిగిందేమిటి? | 11 |
| 3. 80 రోజుల లోగా ప్రపంచాన్ని చుట్టి వచ్చిన రోగం! | 18 |
| 4. కరోనా వైరస్ | 26 |
| 5. నీకు తెలియదు డా॥ స్నో | 30 |
| 6. కోవిడ్ -19 జబ్బు | 48 |
| 7. చికిత్స-టీకాలు | 59 |
| 8. చెయ్యాల్సినవి, చేయరానివి భ్రమలు | 63 |
| 9. కుట్ర సిద్ధాంతాలు - తప్పుడు సమాచారం | 65 |
| 10. స్మరణీయ డా. లి వెన్ లియంగ్ | 69 |
| 11. రోగాల వెనుక రాజకీయం | 73 |
| 12. సామాజిక మాధ్యమాల మధ్య కోవిడ్-19 | 76 |
| 13. కోవిడ్-19 వలన ఆర్థిక స్థితిగతులు | 83 |
| 14. కోవిడ్-19 ఆవల! | 94 |
| 15. Sources | 99 |
| 16. పారిభాషిక పదాలు | 125 |

అధ్యాయం -1

# నూరేళ్ళ ఉపద్రవం

అనేక అంచనాల ప్రకారం, రెండు ప్రపంచ యుద్ధాలలో మరణించిన వారికంటె ఎక్కువమంది ఇన్‌ఫ్లూయంజాతో చనిపోయారు. వందేళ్ళ క్రితం సరైన లెక్కలు లేవుగాని, ఇటీవల ఇన్‌ఫ్లూయంజా మరణాలు, 100 మిలియన్ల వరకూ వున్నాయని కనుగొన్నారు. 1.8 బిలియన్ జనాభాలో యిలా చనిపోయిన వారు 100 మిలియన్లు వున్నారు. నేటి జనాభా నిష్పత్తితో గమనిస్తే 427 మిలియన్ల వరకూ వీరి సంఖ్య వున్నది. ఇండియాలో వున్న అన్ని నగరాల సంఖ్య కంటె ఇది అధికం. కాన్సస్‌లో సైనిక స్థావరం చెంత యిది వ్యాపించింది. కాన్సస్ నుండి అన్నివైపులా యీ వ్యాధి వ్యాపించి, ఐరోపా, దక్షిణ అమెరికా, ఆసియా, ఆఫ్రికా, పసిఫిక్ దీవులకు విస్తరించింది. దీనిని స్పానిష్ ఫ్లూ అని ఎందుకన్నారు? 1918లో స్పెయిన్ రాజు అల్ఫోన్సో – 13 దీని బారిన పడ్డాడు. ఆ వార్త ఆపాలని రాజు కొలువు ప్రయత్నించింది. వైరస్ కంటే వేగంగా సమాచారం వ్యాపించింది. రహస్యంగా అట్టిపెట్టాలని ప్రయత్నిస్తే స్పానిష్ ఫ్లూగా అది ప్రసిద్ధి చెందింది. కొలువుకూటం ఎంత ప్రయత్నించినా వార్త ఆగలేదు. అప్పట్లో యుద్ధకాలపు సెన్సార్ ఉంది. మొదటి ప్రపంచయుద్ధంలో స్పెయిన్ తటస్థంగా వుంది. ఫ్రెంచ్ ఫ్లూ పేరిట అది వార్తలలోకి ఎక్కింది. స్పెయిన్ నుండి యిలా సమాచారం తలెత్తినందున స్పానిష్ ఫ్లూ అనే పేరు దోషపూరితంగా వ్యాపించింది. ఆనాడు ఈ ఉపద్రవం గురించి విస్తారంగా పేర్కొనలేదు. యుద్ధం కారణంగా అలా జరిగింది. అందుకే దీనిని విస్మరించిన 'ఉపద్రవం' అంటారు. ప్రపంచం మరచిపోయిన ఉపద్రవం అది. కాని యిటీవల పెల్లుబికిన ఉపద్రవం వలన మళ్ళీ దానిపై దృష్టి సారించారు. అలాస్కా ప్రాంతంలో నిక్షిప్తమైన దేహాలను పరిశీలించారు. టిష్యూ నమూనాలు గమనించారు. రోగుల చరిత్ర చూచారు. అది H1N1 వైరస్ అని తేల్చారు. బహుశ చైనా నుండి అది మొదలైంది. బహుశ పక్షులలోని ఇన్‌ఫ్లూయంజా వైరస్ నుండి యిది వ్యాపించింది. వీధులలో పిల్లలు దీనిపై పాటలు పాడారు. పెద్దలకంటే

వారే బాగా గ్రహించారు. 20 నుండి 40 మధ్య వయస్సువారెందరో చనిపోయారు. దీని లక్షణాలలో దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం, వూపిరి సమస్యలున్నాయి. ఈ లక్షణాలు క్రమంగా పెరిగి, చావుకు దారి తీశాయి.

1918–19 నాటి ఉపద్రవం అన్నింటికీ మాతృక అని, అమెరికా పరిశోధకులు తేల్చారు. మానవ చరిత్రలో యిది అన్నిటికీ మాతృక అయింది. 2006లో నేచర్ పత్రిక పరిశోధనల వలన అన్ని ఫ్లూ వైరస్‌ల కంటే యిది తీవ్రమైనదని గమనించారు. శవ పరీక్ష వలన, ఊపిరి తిత్తులకు, గాలి పీల్చుకునే ద్వారాలకు తీవ్ర నష్టం కలిగించినట్లు తెలిసింది.

2008లో అంటు రోగాల పరిశీలన పత్రిక ననుసరించి, ప్రధానంగా మరణాలకు బాక్టీరియాలు కారణంగా కనుగొన్నారు. ఇన్‌ఫ్లూయంజాలో ఉత్తరోత్తరా జనించే లక్షణాలు గాలిపీల్చుకునే దారులను ప్రభావితం చేస్తున్నట్లు తెలుసుకున్నారు.

1918లో విల్‌ఫ్రెడ్ ఓవెన్ అనే 20 ఏళ్ళ యుద్ధకాలపు కవి రచనలు జాన్ కీట్స్‌ను, షెల్లీని ప్రభావితం చేశాయి. అతడు స్కార్‌బరోలోని యుద్ధశిబిరం నుండి తన తల్లి సుసన్‌కు రాసిన లేఖ గమనార్హం. పిట్టలవలె మనుషులు రాలిపోతున్నారని అతను వర్ణించి రాశాడు. నాడు జరిగిన విపరీత నష్టాన్ని అతడు గమనించి రాశాడు. యుద్ధ సంక్షోభానికి మించి యీ ఉపద్రవం జరిగింది. నష్టాలను గమనించిన ఓవెన్ 1918 నవంబరులో యుద్ధంలో చనిపోయాడు. యుద్ధం వారం రోజులలో ముగియ నుండగా అతడు చనిపోయాడు. తల్లికి ఆ వార్త చేరింది. యుద్ధ విజయాలు జరుపుకోబోతున్న సందర్భంగా యిలా జరిగింది.

ఒక వ్యాధి ఆకస్మికంగా ఉధృతంగా వచ్చినపుడు లేదా ఉన్నవ్యాధే విస్తృతంగా విజృంభించినప్పుడు దాన్ని 'ఎపిడమిక్' అంటారు. ఇది గ్రీకుపదం (జనం మీద అని అర్థం). ఈ ఎపిడమిక్ వివిధ భౌగోళిక ప్రాంతాలలో ప్రపంచవ్యాప్తంగా బహుళ ప్రజానీకాన్ని ప్రభావితం చేసినప్పుడు దాన్ని 'పాండమిక్' అంటున్నారు. చాలామంది హతమైనప్పుడు ఆ పదం ప్రయోగిస్తారు.

## 1957–58 ఏసియా ఫ్లూ ఉపద్రవం

1957లో కొత్త సంవత్సరంతోపాటు కొత్త ఫ్లూ వైరస్ వచ్చి పడింది. ఇది దక్షిణ చైనాలో మొదలై ప్రపంచమంతా వ్యాపించింది. 1957–58 లో మొదలైన ఫ్లూ బాతులలో మొదలైంది. ఒక నెల రోజులలో అది సింగపూర్‌కు పాకింది.

వైరస్ హరించి పోయే లోపు, హాంకాంగ్ నుండి అమెరికా వరకూ వచ్చి, వేలాదిమందిని చంపేసింది. 1958లో రెండవ ఉప్పెన వచ్చింది. అది అంతమయ్యేలోపు

25 కోట్ల నుండి 100 కోట్ల మందికి అంటుకొంది. రెండు మిలియన్ల వరకూ చనిపోయినట్లు కనుగొన్నారు. అదృష్టవశాత్తు త్వరలోనే వాక్సిన్ రావడంతో ప్రజలు దీనినుండి బయటపడ్డారు.

**1961 కలరా ఉపద్రవం**

ఇండొనేసియాలో కలరా ఉపద్రవం మొదలైంది 1961లో. దీని వెనుక ఇఐటి అనే సూక్ష్మజీవి వ్యాపించింది. ఇండియాను బాగా దెబ్బతీసింది. ఆ కలరా లక్షణాలతో నేటికీ బాధలకు గురవుతున్నారు. 1,43,000 చావులు ఏటా జరుగుతున్నాయి. ఓరల్ రీ హైడ్రేషన్ కనుగొన్న తరువాత దీనివలన వచ్చే చావులు తగ్గాయి.

**హాంకాంగ్ ఫ్లూ ఉపద్రవం 1968**

1968లో వచ్చిన హాంకాంగ్ వైరస్ ప్రపంచమంతా వ్యాపించి, కొత్తరకపు ఇన్‌ఫ్లూయంజాను తెచ్చి పెట్టింది. 1968 నాటికి అది ఇండియాకు, తరువాత ఆసియా అంతా వ్యాపించింది. యూరోప్, అమెరికా వరకూ వియత్నాం నుండి తిరిగి వచ్చిన సైనికుల వలన విస్తరించింది. 1968 నాటి ఉపద్రవం తీవ్రస్థాయికి చేరుకునే నాటికి వాక్సిన్ కూడా వచ్చింది. ఒక మిలియన్ ప్రజలు దీని వలన హతమయ్యారన్నారు. అసలు సంఖ్య ఇంకా ఎక్కువ వుండొచ్చు.

1981 నాటికి ఎయిడ్స్ అనే కొత్త మహమ్మారి వ్యాపించింది. 1983లో ఎయిడ్స్‌కు మూలకారణం హెచ్ఐవి అని గుర్తించారు. దీని మూలం ఏమిటో నిర్ధారణగా సాక్ష్యాధారాలు రాలేదు. 32 మిలియన్ ప్రజలు ఎయిడ్స్ వలన చనిపోయారని లెక్క తేలింది. ఎయిడ్స్‌కు చికిత్స కనుగొన్న తరువాత చాలామంది ప్రాణాలు కాపాడగలిగారు. 2002 నవంబరులో చైనాలో కొత్త కరోనా వైరస్ వచ్చింది. ఇది విశ్వవ్యాప్తమైంది. 2003లో చైనాలో హాస్పిటల్స్ యీ వ్యాధిగ్రస్తులతో సతమతమయ్యాయి. 2003 ఫిబ్రవరిలో వింతరోగం వ్యాపించిందని చైనా ఒప్పుకున్నది. కిడ్నీ నిపుణుడు డా॥లీజియాన్ యీ రోగం బారిన పడ్డాడు.

అతని ద్వారా హాంకాంగ్, సింగపూర్, వియత్నాం, థాయ్‌లాండ్, కెనడాకు వ్యాపించింది. డా॥జియాన్ లుక్ తొలుత సార్స్ వ్యాధిని గుర్తించాడు. 2003 నాటికి కెనడా, జర్మనీ, తైవాన్, థాయిలాండ్, ఇంగ్లండ్, వియత్నాం, హాంకాంగ్, చైనాలలో వ్యాపించింది.

చైనాలో ఆరోగ్యశాఖ పరిశోధనకు అంగీకరించారు. తరువాత తీవ్రమహమ్మారి వ్యాపించినట్లు గుర్తించారు. హాంకాంగ్, హనోయ్, సింగపూర్, టోరంటోలో యీ వ్యాధి వ్యాపించింది. తరువాత అది అదుపులోకి వచ్చింది.

2002 నవంబరులో ప్రారంభమైన యీ వ్యాధి 774 మంది చావుకు దారితీసింది.

**2009లో H1N1 వైరస్ (స్వైన్ ఫ్లూ)**

మెక్సికోలో 2009లో తలెత్తిన కొత్త ఫ్లూ H1N1 ఫ్లూగా గుర్తించారు. 1918లో వచ్చిన స్పానిష్ ఫ్లూతో పోల్చితే, యిది భిన్న లక్షణాలతో వున్నది. ఇదొక కొత్త తరహా ఫ్లూ. యురేషియన్ పిన్ ఇన్ఫ్లూయంజా దీనికి మూలం. దీనికి స్వైన్ ఫ్లూ అని పేరు పెట్టారు. ఇది యువతరాన్ని దెబ్బ కొట్టింది. ప్రజారోగ్య సంక్షోభంగా ఆరోగ్య సంస్థ దీనిని గుర్తించింది. ఇదొక ఉపద్రవం అని జూన్‌లో గుర్తించారు. త్వరగా వాక్సిన్ కనుగొన్నారు.

2010 నాటికి యీ వ్యాధి బలహీనపడింది. అతిశయోక్తిగా దీనిని చూచినట్లు విమర్శలు వచ్చాయి. 2020 మార్చి వరకూ దీనిని ఉపద్రవం అనలేదు.

2012 నుండి మధ్యప్రాచ్యంలో ఉపద్రవం వచ్చింది. కారణాలు తెలియలేదు. సౌదీ అరేబియా జెడ్డాలో 60 ఏళ్ళ వృద్ధుడు ఆసుపత్రిపాలయి, చనిపోయాడు.

డా. అలిమహమ్మద్ జకి యీ రోగలక్షణాలను గుర్తించి నెదర్లాండ్ నుండి సహాయం కోరాడు. జోర్డాన్‌లో జరిగిన పరిశోధనలతో రోగ లక్షణాలు నిర్ధారించారు.

2013-2016లో పశ్చిమ ఆఫ్రికాలో ఎబోలా ఉపద్రవం వచ్చింది. లైబీరియా, సియెరాలియోన్‌లకు వ్యాపించింది. 8 రోజులలో లక్షణాలు బయటపడసాగాయి. ముందు జ్వరం, నొప్పులు, అలసట లక్షణాలు వచ్చాయి.

1914 ఆగస్ట్ 8న ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజా సంక్షేమ సంక్షోభం గుర్తించింది. 2014లో రోగుల సంఖ్య పెరిగిపోయింది.

ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం 28,616 మందికి రోగం సోకింది. ఎబోలా పెద్ద సమస్యగా పట్టి పీడించింది.

2015-16 జికా ఉపద్రవం బాగా వ్యాపించింది. అమెరికా అంతటా పాకింది. దోమకాటుకు వచ్చిందని గ్రహించారు. చాలా దేశాల స్త్రీల ప్రయాణాలకు ఆంక్షలు పెట్టారు.

2018 నుండి కివూ ఎబోలా ఉపద్రవం వచ్చిపడింది. 3444 కేసుల తరువాత దీనిని అదుపులో పెట్టినట్లు ఆరోగ్య సంస్థ ప్రకటించింది.

లార్డ్ బైరన్ చెప్పినట్లు భవిష్యత్తుకు ప్రవక్త - గతం మాత్రమే అని గ్రహించాలి!